క్లుప్తంగా

సీఎంను కలిసిన 'ఆలూరు'



విజయవాడలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిసిన ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల: గణతంత్ర దినోత్సవం సందర్భంగా విజయవాడలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి కలిశారు. అనంతరం రాజ్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఏర్పాటు చేసిన ఎట్‌హోం కార్యక్రమంలో పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా వెంకటరామయ్య



గుంతకల్లుటౌన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ వి.మల్లికార్జునను ప్రొద్దుటూరుకు ఈయన స్థానంలో ప్రొద్దుటూరు కమిషనర్‌గా పనిచేస్తున్న పి.వెంకటరామయ్యను నియమించింది.

ఆలయానికి విరాళం



విరాళాన్ని అందజేస్తున్న దాతలు

గుంతకల్లు రూరల్: కసాపురం గ్రామంలో టీపీఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్మిస్తున్న లక్ష్మీనారాయణ స్వామి ఆలయానికి వాసవీ ఇండస్ట్రీస్ యజమాని సురేష్, ఆయన కుమారుడు ఉదయ్ శుక్రవారం రూ.1.16 లక్షల విరాళాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆలయ వ్యవస్థాపకుడు తలారి పరశురాముడు ఆధ్వర్యంలో దాతల పేరున ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విద్యార్థులకు అభినందన

గార్లదిన్నె: బాల సాహిత్య పురస్కారాన్ని అందుకున్న మర్తాడు ప్రాథమిక పాఠశాల విద్యార్థులను శుక్రవారం ఎంఈఓలు చంద్రనాయక్, వెంకటరమణ నాయక్ అభినందించారు. తెలంగాణ సిరిసిల్ల జిల్లాకు చెందిన డాక్టర్ చింతోజు బ్రహ్మయ్య మెమోరియల్ ట్రస్ట్ వారు 2023కు బాల సాహిత్య పురస్కారం కోసం బాలల పుస్తకాలు ఆహ్వానించారు. మర్తాడు ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న కార్తీక, లఖిత, మానస ఉపాధ్యాయులు వెంకటరమణ సంపాదకత్వంలో రచించిన పసిమొగ్గల పరిమళం బాల కథా సంపుటికి బాల సాహిత్యం పురస్కారం లభించింది.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు



ప్రజలతో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలోని విజయనగర్ కాలనీ, అనంతసాగర్ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతామని జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ పేర్కొన్నారు. శుక్రవారం స్థానికుల విజ్ఞప్తి మేరకు ఆమె ఆయా కాలనీల్లో పర్యటించారు. ముందుగా కాలనీల్లో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి, ఎంత మంది ప్రజలు నివశిస్తున్నారని వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలకు తాగునీటి వనరులు ఎక్కడెక్కడ ఉన్నాయో తెలుసుకున్నారు. త్వరలో కాలనీల్లో తాగునీటి సమస్యలు పరిష్కరించే విధంగా ప్రత్యేక చర్యలు చేపడుతామన్నారు. జెడ్పీటీసీ భాస్కర్, ఎంపీడీఓ తేజోత్స్న, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జనార్దన్, ఎంపీటీసీ రాజేశ్వరి, పంచాయతీ సెక్రటరీ సాధిక్‌వలి, వైఎస్సార్‌సీపీ నాయకులు రాజారెడ్డి, హరి, ఆనంద్, శివ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం

- ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి
- ఘనంగా గణతంత్ర దినోత్సవం

గుంతకల్లు టౌన్: మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగుదామని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు. మహాత్మాగాంధీ, బీఆర్.అంబేడ్కర్ చిత్రపటాలకు పూలు వేసి నివాళులర్పించారు. మహనీయుల త్యాగనిరతిని ఆయన కొనియాడారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్, మాజీ చైర్మన్ రామలింగప్ప, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయాల్లో వేడుకలు

స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జడ్జి జి.మంజుల జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. భారత రాజ్యాంగం గొప్పతనాన్ని ఆమె వివరించారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కమిషనర్ మల్లికార్జున జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహానికి చైర్‌పర్సన్ భవాని, వైస్ చైర్‌పర్సన్ మైమూన్, కమిషనర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులను ప్రశంసాపత్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. గుంతకల్లు డీఎస్పీ కార్యాలయంపై డీఎస్పీ నరసింగప్ప, పోలీస్ స్టేషన్ల వద్దపై సీఐలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ లక్ష్మయ్య జెండా ఎగురవేశారు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వార్డు సచివాలయాలపై జాతీయ పతాకం రెపరెపలాడింది.

గుత్తి: గుత్తి , గుత్తి ఆర్ఎస్‌లతో పాటు మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం రిపబ్లిక్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏడీజే కోర్టు ఆవరణలో ఏడీజే సాదు బాబు, గాంధీ సర్కిల్, మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్‌బీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యాలయాల వద్ద సబ్ రిజిస్ట్రార్ గురునాథం, సబ్ జైలు సూపరింటెండెంట్ మహేశ్వరుడు, ఎంఈఓ రవి నాయక్, ఏడీఏ వెంకటరాముడు, ఏఓ ముస్తాక్ అహ్మద్, సీడీపీఓ ఢిల్లీశ్వరి, ఎస్టీఓ సురేష్, సీఐ వెంకటరామిరెడ్డి, ఎస్ఐ నబి రసూల్, సెబ్ సీఐ శివ సాగర్, ఎస్ఐ సునీల్‌కుమార్ జెండా ఎగురవేశారు. ఇరిగేషన్ కార్యాలయంలో డీఈ నారాయణ, రైల్వే డీజిల్‌షెడ్‌లో సీనియర్ డీఎంఈ రమేష్, స్టాక్ పాయింట్‌లో స్టాకిస్టు సీఎస్‌డీటీ నూరి, గేట్స్‌లో సీఎండీ రఘునాథ్ రెడ్డి, కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, శ్రీసాయి డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర రెడ్డి, ఎంఎస్‌లో ప్రిన్సిపాల్ నీలిమా, ప్రగతి, శ్రీసాయి జూనియర్ కాలేజీల్లో ప్రిన్సిపాళ్లు జాన్ సునీల్, కాంతారెడ్డి, మహాత్మా కాలేజీలో ప్రిన్సిపాల్ ధనుంజయ రెడ్డి జెండాను ఆవిష్కరించారు.

యల్లనూరు: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ధరణిబాబు, తహసీల్దారు కార్యాలయంలో డీటీ శ్వేత, ఎంపీడీఓ కార్యాలయంలో ఏఓ రామచంద్రారెడ్డి, తిరుమలాపురం పంచాయతీ కార్యాలయంలో సర్పంచు రామాంజులరెడ్డి, వేములపల్లి పంచాయతీ కార్యాలయంలో సర్పంచు అశోక్‌కుమార్ రెడ్డి, గ్రంథాలయంలో లైబ్రేరియన్ ప్రకాష్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు.



పార్టీ ఆఫీసులో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

తాడిపత్రి అర్బన్: జూనియర్ సివిల్ కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర్‌రెడ్డి న్యాయవాదులతో కలిసి జెండాను ఎగుర వేసి వందనం చేశారు. మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ జి.రవి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అలెగ్జాండర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రంగారావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఆర్టీఏ కార్యాలయంలో ఎంవీఐ, అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో ట్రైనీ డీఎస్పీ హేమంత్‌కుమార్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు జరిగాయి.

పెద్దవడుగూరు: మండలంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యాలయాల వద్ద తహసీల్దార్ నాగభూషణ,ఏఎస్ఐ నారాయణనాయక్, ఎంఈఓ రాముడు జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పలు రకాల క్రీడలు నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

పామిడి: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక టీసీ హైస్కూల్‌లో విద్యార్థులు 75వ సంఖ్య రూపంలో ఏర్పడ్డారు.

గుత్తి రూరల్: పట్టణంలోని తహసీల్దార్, ఎంపీడీఓ, ఆర్‌డబ్ల్యూఎస్, వైకేపీ, రైతు ఉత్పత్తి సంఘం కార్యాలయాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. ఎంపీపీ విశాలాక్షి, ఎంపీడీఓ చిట్రా శ్రీనివాసులు, తహసీల్దార్ మహబూబ్ బాషా, డీఈ రాజ్‌కుమార్, ఏఈ మంజునాథ్, కొత్తపేట, అబ్బేదొడ్డి, బసినేపల్లిలో సర్పంచ్‌లు గురుమస్తాన్, లావణ్య, మహబూబ్‌బీ ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

శింగనమల : గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం స్థానిక జెడ్పీహైస్కూల్ విద్యార్థులు వీధుల్లో 500 అడుగులజాతీయ జెండాను ఊరేగించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి రామాలయం వరకు అక్కడి నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు జాతీయ జెండాతో ర్యాలీ చేపట్టారు. హెచ్‌ఎం సుజాతమ్మ పాల్గొన్నారు.

తాడిపత్రి: పెద్దపప్పూరు మండల వ్యాప్తంగా శుక్రవారం రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ వెంకటరామిరెడ్డి జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, కార్యాలయ సిబ్బంది, మండల కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ నరసయ్య ఆధ్వర్యంలో కళాశాల నుంచి బస్టాండ్ సర్కిల్ వరకు జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఎస్ఐ శరత్‌చంద్ర పోలీస్ సిబ్బందితో కలసి ర్యాలీలో పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కమిషనర్ మల్లికార్జున, చైర్‌పర్సన్ భవాని

గార్లదిన్నె: తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్ వద్ద శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధికారులు జెండా ఎగురవేసి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఎంపీడీఓ విజయ భాస్కర్, డిప్యూటీ తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపీపీ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు. కల్లూరులోని మిఫ్తహుల్ ఖురాన్ మదరసాలో జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్ జాతీయ జెండాను ఎగురవేశారు. వక్ఫ్‌బోర్డు జాయింట్ సెక్రటరీ ఖాజా పీర్, మదరసా మౌలానా, హాఫీజ్లు పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్: తహసీల్దార్, మండల పరిషత్, కసాపురం నెట్టి ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకటరమణప్ప, ఈఓ విజయ్‌సాగర్ బాబు జాతీయ జెండాలను ఎగువేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ బీవీ మాధవి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు: మండలవ్యాప్తంగా శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ యోగానందరెడ్డి, సీఐ సుబ్రమణ్యం, డిప్యూటీ తహసీల్దార్ మల్లేష్, ఎస్ఐ దిలీప్‌కుమార్, ఎంఈఓ శ్రీదేవి, డాక్టర్ శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

యాడికి: ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో అధికారులు శుక్రవారం జాతీయ జెండా ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేశారు. వాగ్దేవి స్కూల్‌లో 75 ఆకారంలో విద్యార్థులు, వివేకానంద పాఠశాల విద్యార్థులు 75 అడుగుల జాతీయజెండాలో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ బాలమ్మ, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, ఎంపీపీ బొంబాయి ఉమాదేవి,వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, సీఐ నాగార్జున రెడ్డి, సబ్ రిజిస్ట్రార్ హనుమానాయక్, వైద్యాధికారులు శ్రీరాం కుమార్, పరమేశ్వర్, అప్పయ్య, దేవరాజన్, ఎంఈఓ కాసెప్ప, ఈఓపీఆర్డీ వెంకటేశ్వర్లు, ఈఓ ఎర్రిస్వామి, యాడికి సర్పంచు అనూరాధా, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపీటీసీలు వెంకటనాయుడు, రామ్మోహన్, నాగరాజు, గుంతా రామాంజనమ్మ, వెంకటరాముడు, యాడికి ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: మండలంలో 75వ గణతంత్ర దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో అధికారులు జాతీయజెండాలు ఎగురవేశారు. తహసీల్దార్ రమాదేవి, ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్, ఎంపీడీఓ తేజోత్స్న, డాక్టర్ లక్ష్మి స్వాతి, ఏఓ శ్యాంసుందర్‌రెడ్డి, ఎంఈఓ గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. రెడ్డిపల్లి ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ పరిశోధనా కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మల్లేశ్వరి రెడ్డిపల్లి పాలిటెక్నిక్ కళాశాలపై ప్రిన్సిపాల్ డాక్టర్ భార్గవి, రేకులకుంట పరిశోధనా కేంద్రంలో ప్రధాన శాస్త్రవేత డాక్టర్ సహదేవరెడ్డి, జాతీయ జెండా ఎగురవేశారు. జిల్లా జైలులో సూపరింటెండెంట్ రహ్మాన్, ఓపెన్ ఎయిర్ జైలులో సూపరింటెండెంట్ చిన్నారావు, ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ బాలక్రిష్ణ, టీపీఓ రంజిత్‌రెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు. జంతలూరు వద్ద ఉన్న ఏపీఎస్పీ బెటాలియన్‌లో ఇన్‌చార్జి బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ నాగేశ్వరప్ప ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

తాడిపత్రిటౌన్: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలు, కళాశాలలు, పెన్నా సిమెంట్ ఫ్యాక్టరీలో శుక్రవారం గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ అలెగ్జాండర్, ఎంపీడీఓ రంగరావు, ఎంఈఓ నాగరాజు, ఎస్ఐ గౌస్ మహ్మమద్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా వెంకటరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఎంపీటీసీ పవన్‌కుమార్‌రెడ్డి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మల్లిఖార్జునరెడ్డి పాల్గొన్నారు.



జాతీయ జెండా ఎగురవేస్తున్న జడ్జి మంజుల



పామిడి టీసీ హైస్కూల్‌లో 75 సంఖ్య రూపంలో విద్యార్థులు



గుత్తి రూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎంపీపీ, అధికారులు



తాడిపత్రి మండలం వెంకటరెడ్డిపల్లిలో విద్యార్థికి ట్యాబ్ అందిస్తున్న ఎంపీటీసీ పవన్‌కుమార్‌రెడ్డి



ఏపీఎస్పీ బెటాలియన్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న అడిషనల్ కమాండెంట్ నాగేశ్వరప్ప



శింగనమలలో జాతీయ జెండాను ఊరేగిస్తున్న జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు



గుత్తి గాంధీ సర్కిల్లో జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్‌బీ



తాడిపత్రి అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో జెండా వందనం చేస్తున్న ట్రైనీ డీఎస్పీ హేమంత్‌కుమార్



తాడిపత్రి మున్సిపల్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న కమిషనర్ జి.రవి



గార్లదిన్నె మండలం కల్లూరులో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న కాగజ్‌ఘర్ రిజ్వాన్



పుట్లూరు పోలీస్‌స్టేషన్ వద్ద జెండా ఆవిష్కరిస్తున్న సీఐ సుబ్రమణ్యం



యాడికిలో 75 అడుగుల జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

నేడు మండల సర్వసభ్య సమావేశం

గుత్తి రూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ చిట్రా శ్రీనివాసులు, ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరారు. అధికారులు గడిచిన మూడు నెలల ప్రగతి నివేదికలు వెంట తీసుకురావాలని తెలిపారు.

చేపల పెంపకంతో ఆర్థికాభివృద్ధి



మాముడూరు చెరువులో చేపలు వదులుతున్న ఎంపీపీ, అధికారులు

గుత్తి రూరల్: మత్స్యకారులు చేపల పెంపకం చేపట్టి ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, సర్పంచ్‌లు లావణ్య, రత్నమ్మ పేర్కొన్నారు. శుక్రవారం అబ్బేదొడ్డి, మాముడూరు పరిధిలో ఉన్న చెరువులో పీఎంఎంఎస్‌వై పథకం ద్వారా 46 వేల చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మత్స్య సహకార సంఘాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం అన్ని చెరువుల్లో చేప పిల్లలను వదులుతోందన్నారు. మత్స్యకార సంఘాలు చేపలను బాగా కాపాడుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీలు చిన్న వీరన్న, లాలెప్ప, నాయకులు లక్ష్మీకాంత్‌రెడ్డి, రామాంజనేయులు, మాజీ సర్పంచ్ మునలిరెడ్డి, మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

జీపీఎల్ క్రికెట్ టోర్నీ ప్రారంభం

గుత్తి: గుత్తి ఆర్ఎస్‌లోని రైల్వే ఇన్‌స్టిట్యూట్ క్రీడా మైదానంలో శుక్రవారం జీపీఎల్(గుత్తి ప్రీమియర్ లీగ్) సీజన్-3 క్రికెట్ టోర్నీ అట్టహాసంగా ప్రారంభమైంది. అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రెటరీ మధు ఆచారి, ఆర్డీటీ కో-ఆర్డినేటర్ యుగంధర్‌రెడ్డి, ఫిట్నెస్ ట్రైనర్ బొమ్మన్న టోర్నీని ప్రారంభించారు. మూడు రోజుల పాటు టోర్నీ జరగనుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కోచ్‌లు నరేష్, జోషి, రఘు, రైల్వే ఇన్‌స్టిట్యూట్ సెక్రటరీ రవి, ట్రెజరర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

గుత్తి: గుత్తి ఆర్ఎస్ శివారులోని పత్తికొండ రోడు బ్రిడ్జి వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. వివరాలు..తుగ్గలి మండలం రాతనకు చెందిన మధు బైక్‌లో గుత్తిలో పని ముగించుకుని స్వగ్రామానికి బైక్‌పై బయలుదేరాడు. పత్తికొండ రోడు బ్రిడ్జి వద్ద బైక్‌ను ఆటో ఢీకొంది. ఘటనలో గాయపడిన అతడిని స్థానికులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

యువతతోనే దేశాభివృద్ధి



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న కెనరా బ్యాంక్ సిబ్బంది

శింగనమల: యువతతోనే దేశాభివృద్ధి సాధ్యమని శింగనమల కెనరా బ్యాంక్ మేనేజర్ రమేష్ అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయుడు రోగప్ప విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సుజాతమ్మ, బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ వనతారెడ్డి, సిబ్బంది రవి, షబ్బీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గార్లదిన్నె: ప్రతి విద్యార్థి కష్టపడి చదివితే బంగారు భవిష్యత్ ఉంటుందని కెనరా బ్యాంకు మేనేజర్ హరిలాల్ పేర్కొన్నారు. శుక్రవారం కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో మోడల్ స్కూల్లో విద్యార్థులకు భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేడ్కర్ పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. తొలి మూడుస్థానాల్లో నలిచిన విద్యార్థులు శైలజ, లిఖిత, మానసకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

తాడిపత్రి: తాడిపత్రి రూరల్ పోలీసులు శుక్రవారం అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న 26 ట్రాక్టర్లు పట్టుకున్నారు. గంగాదేవిపల్లి, చుక్కలూరు, సజ్జలదిన్నె, ఆలూరు, బ్రాహ్మణపల్లి, హుసేనాపురం, వీరాపురం తదితర ప్రాంతాల్లో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా ట్రాక్టర్లను సీజ్ చేసి వాహన యజమానులు, డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ మహ్మద్ గౌస్ తెలిపారు.

కుల గణనలో ఫస్ట్

పుట్లూరు: కులగణనలో పుట్లూరు మండలం 86.59 శాతంతో జిల్లాలో ప్రథమ స్థానంలో ఉన్నట్లు ఎంపీడీఓ యోగానందరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సిబ్బంది సమన్వయంతో సర్వే వేగవంతంగా పూర్తవుతోందని పేర్కొన్నారు.